## అడల్ట్స్ ఓన్లీ!

**A**

# అందీ అందని అందం


**శ్రీసాయిపల్లవి**

‘‘ఇంకెంత ’ జస్ట్- ఓ పది నిము షాలు’’..

జాహ )వి తన సొంతం కాబో తోంది.

ఇంత ాలం తనను ఊరించిన ఆ అందాల ..

అంది ందకుండా కవ్వించిన వైనాలు గుర్తుకు చ్చుకుంటుంటే ఒళ్ళు పులక



రించిపోతుంది...

ఫలానా అని చెప్పటం కష్టంగానీ... ు శరీరంలో అణువణువూ తనను వెర్రెక్కించింది.

గుండ్రటి మొహం...

చక్రల్లాంటి కళ్ళు..

కసిగా కొరికి పారేయాలనిపించే బు ...

నవ్వినప్పుడల్లా తళుక్కున మెరిసే ...ు...

బుగ్గన గమ్మత్తయిన సొట్ట...

తల్లిదండ్రుల అదుపు ఆజ్ఞల్లో ండని టీనేజ్ పిల్లల్లా...పైట చాటున ఒదగని పరువా ..

గుప్పెట్లో బంధించటానికే అ ట్లు సన్నటి నడుము...

కొందరాడవాళ్ళు వెనక నుంచి చూస్తే అందంగా కనపడతారు. మరికొంతమంది ఎదురుగా నిలుచుంటే ఆకర్షణీయంగా అనిపిస్తారు.

అదేం చిత్రమో! జాహ్నవి ఎలాగైనా ఆకట్టుకుంటుంది.

ఆమెది చామన ఛాయ...

‘‘పదహారేళ్ల వయస్సులో కోతి కూడా అందంగా ఉంటుంది లెద్దూ’’ స్నేహితులు అప్పుడప్పుడు కవ్వించేవారు. ఆమెను ఏదో ఒక రకంగా విమర్శించి తన ఆట పట్టించేవాళ్ళు. పోనీలే అని సర్దుకుపోయే వాడు కాదు. వాదించి, ఎదిరించి, వాళ్ళని గెలిచేదాకా తనకి నిద్రపట్టేది కాదు. ఇది ప్రేమో, ఆకర్షణో అన్న మీమాంస ఏనాడూ కలగలేదు. జాహ్నవి పేరంటే తనకు ఇష్టం...ఆమెను చూడకుండా ఒక్కరోజైనా ఉండలేక పోయేవాడు. అసలు ఆమె కోసమే-మింగుడు పడకపోయినా ఆర్ట్స్ సబ్జక్టు తీసుకున్నాడు. ఉదయం, సాయంత్రం కాలేజీకి వెంట వెళ్ళిరావటం దగ్గర్నుంచి...ఆదివారం సాయంత్రం పార్కులో కలుసుకునే వరకూ తన స్నేహం పరిమళించింది. శరీరం ఏకాంతం కోసం తహతహలాడటం ప్రారంభించింది.

అప్పుడు మొదలయ్యాయి అతని ప్రయత్నాలు.

ఒకటి కాదు...రెండు కాదు...మూడు సార్లు...ఆమె అందినట్టే అంది జారిపోయింది.

ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనైనా...

ఆమెను సొంతం చేసుకోవాలి...

పచ్చిగా చెప్పాలంటే అనుభవించి తీరాలి...అనుకున్నాడు.

ఇంట్లో పెద్దవాళ్ళు ఊరెళ్ళారన్న వర్తమానం అందుకుని ఉదయాన్నే ఆత్రంగా వచ్చాడు. చంటి పిల్లలకి ఆడుకోటానికి గిలక్కాయ ఇచ్చినట్టు...చేతిలో ఈ పుస్తకాలు పెట్టి...

వంటింట్లోకి జారుకున్న మనిషి...‘‘ఇంకా రాదేం?’’

ఓ వైపు అసహనంగా ఉన్నా...

ఆశగా, ఆత్రంగా ఎదురు చూడసాగాడు తను.

సరిగ్గా అదే సమయానికి...

★★★

జాహ్నవి వంటింట్లో గిన్నెలు సర్దుతున్నదన్న మాటే గానీ, ఆమె మనసంతా రాత్రి తాలూకూ దృశ్యం మీద

నిలిచి వుంది.

అప్పుడు తను గాఢనిద్రలో వుంది. ఎలా రాత్తుగా మెలుకువ వచ్చిందో తెలీదు. పక్కగదిలో మాటలు స్పష్టంగా విని స్తున్నాయి. నవ్వులు... గుసగు సలు... కలగాపులగంగా...

''ప్లీజ్! ఈ ఒక్కరోజు...''

''అబ్బ! ఉదయం లేవటం కష్టంగా ఉంట ది. పొద్దున్నే ఐదున్నరకి లేస్తే గానీ పిల్లల్ని స్కూలుకు పంపడం కుదరద ఇవ్వాల్టికి అటు తిరిగి పడు కోండి...''

''అలా కాదు- నా మాట విను''

''ప్రతి రోజూనా! ఇలా చేశారంటే- పిల్లల దిలో పడుకుంటా...''

''అమ్మో! అంతపని చేసి- నన్ను పస్తు ట్టకు, కొద్దిగా దగ్గరికి... ఆ! చాలు...''

''అబ్బ! మొరటు మనిషి- కొంచెం జాగ్గా ఉంటే మీ సొమ్మేం పోయింది''

జాహ్నవి మెల్లగా మంచం దిగి కిటికీ దగ్గ ు నడిచింది. బెడ్‌లైట్ వెలుతు రులో ఆ రెండు ఆకారాలు స్పష్టంగా క స్తున్నాయి. వాళ్ళిద్దరు తన అన్నా- వదిన. ముప్పాతిక నగ్నంగా వున్నారు

''మీ అన్నయ్య నన్ను నోరు తెరవనివ్వ . ఆయన్ను చూస్తేనే నాకు కాళ్ళూ, చేతులు ఆడవు బాబూ'' అని భయ భయంగా కనిపించే వదిన-

రాత్రి పడక మీద అన్నయ్యను ఎలా దబ యిస్తుందో? ఆమెకు ఆశ్చర్యం అనిపించింది.

గంభీరంగా కనిపించే అన్నయ్య అడుగడ నా ఆమెను ప్రాధేయపడటం కూడా వింతగా కనిపించింది.

రాత్రి తాలూకూ చీకటి మనుషుల ప్రవర్త మీద కూడా ముసుగు కప్పు తుంది కాబోలు...

బతిమాలి కౌగిలిలోకి బలవంతంగా వదిన లాక్కున్న అన్నయ్య- ఇరవై నిముషాలు పైగా ఆమె శరీరంతో చిత్రవిచిత్ర ఆడుకున్నాడు.

ఇంతకు ముందు ఇటువంటి సంఘటన పుస్తకాల్లో చదివింది. కొన్ని సినిమాల్లోనూ చూసింది. మొట్ట మొదటిసారి నిజ జీవితంలో... ఇలా...!

ఆమెకు భయం వేసింది. గొంతు తడారిపోయింది. చప్పుడు చేయకుండా మంచం మీదకు చేరి నిండా ముసుగు పెట్టుకుంది. క్రమంగా కాసేపటికి పక్క గదిలో సంభాషణ సద్దుమణిగింది. ఆమెకు మాత్రం నిద్రపట్టలేదు.

అవే ఆలోచనలు...

మంచం మీద అన్నయ్య, వదిన...

ఒక దశలో ఆ మంచం మీద తనే ఉన్నట్లు ఊహల్లోకి వెళ్ళింది. పక్కన తన ప్రియుడు కిరణ్.

''తను కూడా వదినలాగే బెట్టు చెయ్యాలి. ముందుగా ఒప్పేసుకుంటే లోకువవుతుంది'' తెల్లవారు ఝామున అన్నయ్య, వదిన పిల్లలతో సహా ఊరెళ్ళిపోవడంతో కిరణ్‌కు కబురు పంపింది.

ముందు గదిలో నుంచి కేక వినపడుతూంటే ఆలోచనల్లోంచి బయటపడింది.

''పాపం కిరణ్! దాదాపు అరగంట నుంచి తన కోసం ఎదురు చూస్తున్నాడు'' అనుకుంటూ పరుగు పరుగున వచ్చింది.

అప్పటికే ఆమెను ఎలా ముగ్గులోకి లాగాలో... కాదంటే ఎలా బలవంతంగా ఒప్పించాలో ప్రణాళిక వేసుకుంటున్నాడతను. చటుక్కున తలెత్తి చూస్తే జాహ్నవి కనిపించింది.

''అబ్బ! ఇవ్వాల్టికి ఆ వంటిల్లు వదిలి రావేమోనని భయపడ్డాను''

ముందుగా సంభాషణ ప్రారంభించాడు కిరణ్.

అనవసరంగా సమయం వృథా అయిపోతోందన్న ఆందోళన...

త్వరగా వచ్చిన పని కానిచ్చేయాలన్న ఆత్రం... జమిలిగా అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

వారం రోజుల క్రితం-

సినిమా హాల్లో మొట్ట మొదటిసారిగా ఆమెను తాకాడు. అక్కడున్న రెండున్నర గంటలు ఎంత త్వరగా గడిచాయో! అతనికి అర్థం కాలేదు.

ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని మృదువుగా నిమురుతూ...

అక్కడ నుంచి భుజాలమీదుగా గుండెలపైకి... జార్చి... పెదాలను ఎంగిలి

---

## పీపిం టామ్

తలుపుకన్నాల్లోంచి, కిటికీ సందు చి దొంగతనంగా తొంగి చూసేవాళ్ళని ఆంగ్లంలో ర దాగా 'పీపింగ్ టామ్' అంటారు. అంకుల్ మ్ లాగ ఈ పీపింగ్ టామ్ వెనుక కూడా ఓ బుల్లికథ ఉంది.

వైభవోపేతమైన జీవితం గడిపిన రోమ్ దేశ యువరాణుల్లో ఒక్కరైన లేడీగొడివ చాలా అందగత్తె. ఆమెకు లేని హాబీ లేదు. ఒకరోజు ఉన్నట్టుండి ఒంటి మీద నూలు గు లేకుండా నగ్నంగా గుర్రపు స్వారీ చేయాలని వి డకో వింత కోరిక పుట్టింది. వినడానికి కోరిక స చిత్తంగా అనిపించినా యువరాణి మాట చచ్చి ట్లు మన్నించి తీరాలి గనక మంత్రులంతా కలిసి ద కో తరుణోపాయం కనిపెట్టారు.

లేడీగొడివ గుర్రం మీద నగ్నంగా నగర ప్ర ణ చేసినంతసేపూ రోమ్ నగరంలోని మగవారంతా లు పులేసుకుని ఎవరిళ్ళల్లో వాళ్ళు ఉండిపోవ నీ, మగ పురుగన్నది బయటకి కనిపించటానికి వీల్లేదని, ఆజ్ఞనుల్లంఘించిన వారు శిక్షార్హులనీ దండోరా వేయించారు.

రాజులతో గొడవ పడ్డమంటే కొరివితో తలగో



క్కోవడమే కదా! మనకెందుకొచ్చిన గొడవ! గొడివ గార్ని చూస్తే ఎంత, చూడకపోతే ఎంత అని ఊరు ఊరంతా తలుపులేసుకుని లోపల కూర్చుంది. కానీ అప్పనంగా వచ్చిన ఈ మహదవకాశాన్ని వదులుకోదల్చుకోలేదు రసహృదయుడు, పాతికేళ్ళ నవ యువకుడు హర్వీన్ డిగర్. తలుపు ఓరవాకిలి వేసి పక్కన నక్కి 'రాయల్ బ్యూటీ' నగ్నసౌందర్యాన్ని నయనానందకరంగా వీక్షిస్తున్న డిగర్ నిఘా విభాగం కళ్ళల్లో పడిపోయేడు.

అతన్ని అరెస్ట్ చేసి వధస్థలి ఎక్కించి ''చివరిసారిగా ఏమైనా చెప్పుకోదలిస్తే చెప్పుకో'' అని అడిగితే, ''అందాల యువరాణి మహత్తర మనోజ్ఞ సౌందర్యాన్ని కళ్ళారా చూశాక ఈ ప్రపంచంలో ఇంక దేన్నీ నాకు చూడాలని లేదు. ఎవరూ చేయలేని పనిచేసి రాజాజ్ఞను ధిక్కరించిన నా ధైర్యం, కీర్తి చరిత్రలో మిగిలిపోతుంది. అంతకుమించి నాకేం వద్దు. ఈ జన్మకీ తృప్తి చాలు..'' అన్నాట్ట.

చరిత్రలో మొట్టమొదటి 'పీపింగ్ టామ్'గా అతన్ని గుర్తించి ఆ పైన తమ పని కావించారు శిరచ్ఛేదకులు. అప్పట్నించి పీపింగ్ టామ్ అనిపించుకోవడం ఘనతగా ఉండేది. కానీ రాను రాను అటువంటి పన్లు చేసే వాళ్ళని చాలా చులకనగా చూసి అసహ్యించుకునే స్థితికి చేరింది సమాజం.

**-బి.పి.రెడ్డి**

చేస్తూ...

ఓ వైపు తన చేతుల్ని నెట్టివేస్తూనే...

జాహ్నవి అన్నింటికి ఒప్పుకోవటం-

కిరణ్‌కి సంతృప్తినిచ్చింది. తను ఎక్కు శ్రమ పడనవసరం లేకుండానే ఆమె దారిలోకి రావటం హుషారునిచ్చింది.

''ఏం మాట్లాడవే?'' మళ్ళీ అడిగాడు.

ఆమె ఉక్కిరి బిక్కిరవుతోంది. అత ఎందుకు ఇంటికి రమ్మన్నదీ తెలుసు. కొద్దినిముషాల క్రితం ఆమె మధ హిల్లో తేలియాడింది.

ఒక్కమాటలో చెప్పాలంటే...

మానసికంగా కిరణ్‌తో...అప్పటికి చ ాసార్లు ఆ 'అనుభవాన్ని' చవి చూసింది. వర్తమానంలోకొచ్చేసరికి ఆమె భయాందోళనలు కమ్మేశాయి. నుదుటి మీద చిరు చెమట ప్రత్యక్షమైంది.

కిరణ్ బయట పడటంలేదుగానీ అతని పైకి చెప్పలేని కంగారు. ఎంతైనా మగవాడు కదా! ముందుగా చొరవ తీసుక ్నాడు.

కుర్చీలో నుంచి ఒక్క ఉదుటున లేచ ఆమెను బిగి కౌగిలిలో బంధించాడు. ఆమె చేతులు అతని భుజంమీద ను ి నడుమును అల్లుకున్నాయి.

సరిగ్గా ఇలాంటి సమయంలోనే...

ఓ స్నేహితురాలు రావటంతో...

క్రితం సారి అనుకోని అవాంతరం ఏర్ప ంది.

ఇప్పుడు అలాంటిది జరిగితే తను సహి వలేడు

పక్కకి చూశాడు. ఆహ్వానిస్తూ మం ం కనిపించింది. తెల్లగా పువ్వు లాంటి దుప్పటి...

అందంగా అమర్చిన తలగడలు...

రెచ్చగొట్టేట్టుగా వున్నాయి.

తను ఇక నిభాయించుకోలేనేమో అను ్నాడు కిరణ్.

రాత్రంతా నిద్రలేకపోవటం వల్లో-

పురుష స్పర్శ కలిగించిన మత్తువల్లో-

జాహ్నవికి రెప్పలు వాలిపోతున్నాయి.

గుండె వేగంగా కొట్టుకుంటోంది.

''ఏయ్! మాట్లాడవే'' అతను పిలుస ట్టు తెలుస్తోంది గానీ జవాబు చెప్పే స్థితిలో లేదు. గొంతు తడారిపోయ ట్టుగా అనిపించింది. లోపలకు వెళ్ళి ఫ్రిజ్‌లో నీళ్ళు ఒంటిమీద కుమ్మరిం కుంటే బావుండునేమో అనిపించింది. అంతగా శరీరం కాలిపోతోంది.

ఎదురుగా అతను ఆవేం పట్టించుకునే ిలో లేడు. ఆమె నడుం చుట్టూ చేయివేసి నడిపించుకుంటూ తీసికెళ్ళి మం ి మీదకి తోశాడు.

కళ్ళు...ముక్కు...పెదవులు...చి గడ్డం...మెడ...భుజాలు...

గుండెలు...నడుము...అక్కడి నుంచి కిందకు జారుతూ...

శరీరంలో ఒక్కో భాగాన్నీ....దేన్నీ వదలకుండా తడుముతూ స్త్రీత్వాన్ని తట్టిలేపుతూ...విజృంభిస్తున్నాడు ఆవేశంగా.

చేతికందిన ఆహారం త్వరగా నోటికందించాలన్న తాపత్రయంలో ఉన్నాడు. అప్పటికే ఆమెను మైకం కమ్మేసింది. యాంత్రికంగా అతనికి సహకరిస్తోంది.

ఒకటి, రెండు క్షణాలయితే కిరణ్ లక్ష్యం పూర్తిగా నెరవేరేదే!

ఇంతలో...

దబదబ తలుపుశబ్దం వినిపించింది.

గబుక్కున తేరుకుంది జాహ్నవి! తన శరీరాన్ని ఆక్రమించుకున్న అతన్ని పక్కకు తోసి మంచం మీద నుంచి వేగంగా లేవబోయింది.

కిరణ్ వదలలేదు.

మరింత దృఢంగా ఆమెను పట్టుకున్నాడు.

''ఆ వచ్చిన వాళ్ళు కొంచెం సేపు చూసి వెళ్ళిపోతారులే'' లెక్కచెయ్యనట్టుగా చెప్పాడు అతను.

ఆశించినట్టు బయట శబ్దం ఆగలేదు సరికదా వాళ్ళు తన పేరు పెట్టి పిలవడం ఆశ్చర్యం కలిగించింది. అంతకు మించిన భయం కూడా. రహస్యంగా వెనక గుమ్మంలోంచి తను లోపలికి వచ్చాడు. ఎవరు పసిగట్టారో ఏమిటో?

''మైగాడ్ తనను ఈ పరిస్థితుల్లో చూస్తే...! చంపి పాతరెయ్యరూ?''

కాళ్ళ దగ్గరున్న ప్యాంటు చటుక్కున వేసుకుని తలుపు తీశాడు.

జాహ్నవి తలుపు పక్కకు తప్పుకుంది.

''ఒరేయ్! ఆ వై.ఆర్.కెగాడు మీ చెల్లెల్ని బండెక్కించుకుని వెళుతున్నాడు. కంబాల చెరువు సెంటర్లో కనిపించాడు. వాడసలే అమ్మాయిల పిచ్చోడు. మీ చెల్లెల్ని ఏం చేస్తాడో'' ఆ వచ్చిన వ్యక్తి చెప్పుకుపోతున్నాడు కంగారు పడుతూ.

అప్పటి వరకూ కిరణ్‌లో సెగలు కక్కుతున్న కోరిక చప్పున చల్లారింది. ఇప్పుడు...

చెల్లెల్ని ఎలా రక్షించుకోవాలా? అన్న ఆలోచన ప్రారంభమైంది అతనిలో.

ఒక్క అంగలో గేటు దాటిన వాడల్లా....తిరిగి మళ్ళీ అంతే వేగంగా లోపలికి వచ్చి - ''ఐయామ్ సారీ జానూ. మనం పెళ్ళి చేసుకునే వరకూ నిన్ను ఇలా ఇబ్బంది పెట్టను'' అని వేగంగా వెళ్ళిపోయాడు.

ఈ పరిణామాన్ని ఆమె ఊహించలేదు. తేరుకుని పరీక్షగా చూసేసరికల్లా కిరణ్ ఆ వీధి దాటుతూ కనిపించాడు.

గదిలో మంచం మీద దుప్పటి చాలా వరకూ నలిగిపోయింది. అటువైపు తిరిగినదల్లా అలాగే చూస్తూ ఆలోచనల్లోకి జారుకుంది టీనేజ్ గర్ల్ జాహ్నవి.

★

